క్లుప్తంగా

కార్యకర్తల కుటుంబాలను పార్టీ ఆదుకుంటుంది
అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

అల్లాదుర్గం(మెదక్): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పార్టీ ఆదుకుంటుందని అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చెప్పారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త రమేశ్ ఇటీవల మృతి చెందారు. శనివారం రమేశ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ ఆదుకుంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, కాయిదంపల్లి సర్పంచ్ బేతయ్య, స్థానిక నాయకులు బల్‌రాంరెడ్డి, పవన్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

తరలిన బంజారా ఉద్యోగులు



పూజ చేస్తున్న బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం ప్రతినిధులు

నర్సాపూర్: పటాన్‌చెరులో శనివారం జరిగిన తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు నర్సాపూర్‌లోని సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులు తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

మల్లన్న ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పూజలు చేస్తున్న మాధవానంద సరస్వతీ

నర్సాపూర్: నర్సాపూర్‌లోని శ్రీ కేతకి భ్రమరాంబ సమేత శ్రీమరకత మల్లికార్జునస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా ఆలయ అర్చకుడు గాడిచర్ల హరికృష్ణశర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి పలు పూజలు చేశారు. గణపతిపూజ, దేవతాహ్వానం, రుద్ర యాగం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. కాగా రంగంపేట పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతీ స్వామి ఉత్సవాల్లో పాల్గొని స్వామికి పూజలు నిర్వహించారు. యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చదువుతో ఉజ్వల భవిష్యత్



సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న జోసఫ్

శివ్వంపేట(నర్సాపూర్): ఉన్నత చదువులతో ఉజ్వల భవిష్యత్ విద్యార్థుల సొంతం అవుతుందని బేతాని అనాథ ఆశ్రమ నిర్వాహకుడు సజీవ్ వర్గీస్ జోసఫ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మగ్దుంపూర్ గ్రామంలో ఉన్న జోసఫ్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. 3 నుంచి 7 వ తరగతి విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శీనా, సైన్స్ ఉపాధ్యాయురాలు పావని, సిబ్బంది విల్సన్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం వైద్యసిబ్బంది గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కమల, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బగలాముఖీ చిత్రం ఆవిష్కరణ

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో నిర్మిస్తున్న బగలాముఖీ శక్తిపీఠం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే నెల 7 నుంచి 10 వరకు విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించి బగలాముఖీ విగ్రహ చిత్రపటాన్ని శనివారం రాత్రి శక్తిపీఠం ట్రస్ట్ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, హై కోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

బిల్లులు రాక.. పనులు జరగక

- మధ్యలోనే నిలిచిన భవన నిర్మాణాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నర్సాపూర్‌లో నిలిచిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు భవన నిర్మాణ పనులు

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన భవన నిర్మాణాల పనులు నిలిచిపోయాయి. నిర్మాణ పనులు పూర్తయిన మేరకు ప్రభుత్వం నుంచి బిల్లులు రానందున పనులు ఆగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిర్మాణ పనులు పూర్తయిన మేరకు రికార్డు చేయడంలో జాప్యం జరగడం, రికార్డు చేసినా.. ప్రభుత్వం నుంచి సకాలంలో బిల్లులు రావడం లేదని తెలిసింది. భవనాలు పూర్తి చేయనందున ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నర్సాపూర్‌లో చేపట్టిన మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణం, వైకుంఠధామంలో పనులు, మార్కెట్‌యార్డు భవనం, డంపింగ్‌యార్డు నిర్మాణ పనులు చేపట్టగా దాదాపుగా అన్ని పనులు వివిధ దశల్లో నిలిచిపోవడం విచారకరం.

- నర్సాపూర్ మున్సిపాలిటీకి రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో పట్టణంలో చేపడుతున్న నిర్మాణ పనుల పర్యవేక్షణ కొరవడుతుందని విమర్శలు వస్తున్నాయి. పర్యవేక్షణ లేకపోవడం, పనులు రికార్డు చేయడంలో జాప్యం జరుగుతోంది. దీంతో కాంట్రాక్టర్లకు బిల్లులు ఆలస్యంగా రావడంతో పనులు నెలల తరబడి నిలిచిపోతున్నాయి.
- నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కోటి రూపాయలతో మున్సిపాలిటీ కార్యాలయ భవనం నిర్మించ తలపెట్టారు. టెండర్ అయ్యాక పనులు చేపట్టారు.
- భవన నిర్మాణాన్ని జూన్ – 2023 వరకు పూర్తి చేయాలన్న నిబంధనలు ఉన్నాయి. ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తి కాలేనందున సుమారు నెల రోజులుగా పనులు నిలిచాయి. కాగా బిల్లు కోసం ఎదురు చూస్తున్నారు.
- మున్సిపాలిటీ కార్యాలయానికి సొంత భవనం లేనందున మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.
- ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయగా పనులు చేపట్టారు. పనులు సుమారు 50శాతం వరకు పూర్తవగా బిల్లులు రానందున పనులు సుమారు రెండు నెలలుగా నిలిచాయి.
- మార్కెట్ యార్డు నిర్మాణం నిదానంగా సాగడంతో కూరగాయలు, మటన్, చికెన్ వ్యాపారులతో పాటు వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.
- వైకుంఠధామంలో పలు వసతులు కల్పనలో భాగంగా సీసీరోడ్లు, షెడ్లు, బోరు, నీటి వసతి కల్పించేందుకు ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించగా పనులు చేపట్టారు.
- అగ్రిమెంట్ గడువు వరకు పనులు పూర్తి కాకపోవడం గమనార్హం.
- డంపింగ్‌యార్డు నిర్మాణ పనులు సైతం నిదానంగా సాగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. డంప్‌యార్డు కోసం సుమారు రూ.40 లక్షలు మంజూరు కాగా, నిర్మాణ పనులు మూడు నెలలుగా నిలిచిపోవడం గమనార్హం.
- డంప్‌యార్డు లేనందున మున్సిపాలిటీ సిబ్బంది పట్టణంలో సేకరించిన చెత్తను పట్టణ శివారులోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల పక్కన దేవాలయ భూముల్లో చెత్తను పారేస్తున్నారు. దీంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

త్వరలో పూర్తి చేయిస్తా



పట్టణ పరిధిలో చేపట్టిన ఆయా భవనాల నిర్మాణ పనులు వివిధ కారణాలతో నిలిచిపోయాయి. అన్ని పనులు త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటా. గడువు లోగా నిర్మాణాలు పూర్తి చేయించేందుకు కృషి చేస్తా.

– వెంకట్‌గోపాల్, మున్సిపాలిటీ కమిషనర్

అదనపు కలెక్టర్ ఆదేశించినా.. మొదలు కానీ పనులు

- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ గత నెల 15న మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన మార్కెట్ యార్డు, మున్సిపాలిటీ భవనం, వైకుంఠధామం, డంప్‌యార్డు నిర్మాణ పనులను పరిశీలించారు.
- నిలిచిన పనులు ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయించాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఆదేశించి 20 రోజులు గడుస్తున్నా ఏ ఒక్క పనిలో కదలిక లేకపోవడం గమనార్హం.

పగిలిన పైపులైన్‌కు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

నర్సాపూర్: 'సాక్షి'కథనానికి మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. ఈనెల 5న 'సాక్షి'లో పగిలిన పైపు.. వృథాగా నీరు అనే కథనం ప్రచురితమైంది. దీంతో మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్ స్పందించి.. పైపులైన్‌కు మరమ్మతులు చేయించి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పైపులైన్‌కు మరమ్మతులు చేయించడంతో పాటు ట్యాంకు వద్ద అవసరమైన చిన్న చిన్న మరమ్మతులు చేయించినట్లు ఆయన చెప్పారు.



మరమ్మతులు చేయిస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు



నర్సాపూర్ రూరల్: పెద్దచింతకుంటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, శ్రీవత్సవ్‌శర్మ, సిబ్బంది ఉన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని పెద్దచింతకుంటలో వెలసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, అభిషేకం, అలంకారణ, హనుమాన్‌చాలిసా, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెలించుకున్నారు. కొంతమంది భక్తులు సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌చారి, అర్చకుడు రాధాకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో నాయకులు బూత్ కమిటీల ప్రతినిధులు

నర్సాపూర్: రాబోయే రోజుల్లో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల పాత్ర కీలకంగా ఉంటుందని, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లిగోపి చెప్పారు. శనివారం స్థానిక సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో సమావేశం ఏర్పాటు చేయగా, వర్చువల్‌గా మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడి బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు పలు సూచనలు చేశారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న గోపి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లదే కీలక పాత్ర ఉంటుందని చెప్పారు. సమావేశంలో గోపి, పార్టీ ఇన్‌చార్జ్ గంగిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్, పార్టీ నాయకులు రాజేందర్, సురేశ్, రఘువీరారెడ్డి, బాల్‌రెడ్డి, బుచ్చేశ్, నర్సింహనాయక్, ఆంజనేయులుగౌడ్, రవిగౌడ్, సతీశ్‌యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మల్లికార్జునస్వామి జాతర



రథోత్సవంలో భక్తులు



స్వామి వారిని దర్శించుకుంటున్న బీజేపీ నాయకులు

నర్సాపూర్ రూరల్: ముగిసిన శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జునస్వామి జాతర ఉత్సావాలు శనివారం రథోత్సవంతో ముగిశాయి. మండల ౖ గొల్లపల్లిలోని శ్రీ కేతకీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర నాలుగు రోజులుగా ఆలయ ఫౌండర్, నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రథోత్సవంతో ఉత్సావాలు ముగిశాయి. రథోత్సవాన్ని పారంభించి గ్రామంలోని పలు వీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేద పండితులు హరిప్రసాద్ శర్మ నేతృత్వంలో చేపట్టారు. స్వామి వారిని భువనగిరి మాజీ ఎంపీ బీజేపీ నాయకుడు బుర్ర నర్సయ్య గౌడ్, నర్సాపూర్ బీజేపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ గోపీ, సురేశ్, బాల్‌రెడ్డి, రఘువీరారెడ్డి, చిన్న రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో నేల సారవంతం

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు యాసంగి పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలని ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. శనివారం మండలంలోని నాగ్సాన్‌పల్లి, ముస్త్రాజ్‌పల్లి గ్రామాల్లో రైతులకు యాసంగి సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి చేయాలని తెలిపారు. ఒకే రకమైన పంటను కాకుండా ప్రతీ సిజన్‌లో పంటను మార్చాలన్నారు. దీంతో నేల సారవంతంగా ఉంటుందన్నారు. రైతులు భూసారం కోసం పీఎస్‌బీ (పాస్పరస్ సల్బ్యుబుల్ బ్యాక్టీరియా) చల్లడం వల్ల నేలలోని భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందేలా చేస్తుందన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలని వివరించారు. రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. లేకపోతే పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి డబ్బులు రావని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు మంచి నీటిసరఫరా వసతి



హెచ్‌ఎంకు బబుల్స్ అందిస్తున్న లక్ష్మీనగర్ కాలనీవాసులు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహాన్ని తీర్చేందుకు పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీవాసులు ముందుకు వచ్చారు. అందులో భాగంగా శుక్రవారం పాఠశాల హెడ్మాష్టరు వీరేశంకు పలు నీటి బబుల్స్ అందజేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం వరకు నీటి వసతి కల్పిస్తామని కాలనీవాసులు వెంకటేశం, సీహెచ్ శ్రీనివాస్, నగేశ్, హనుమంతు, వీరేశం, జీవన్, షఫియోద్దీన్, నర్సింలు, రాధాకృష్ణ, మురళీకృష్ణ, తదితరులు హెచ్‌ఎంకు వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. విద్యార్థుల దాహం తీర్చాలని నిర్ణయించి తమ వంతు సహకారం అందిస్తున్నామని వివరించారు. కాగా తాగు నీటి సమస్య పరిష్కరించేందుకు సహాయం చేసిన కాలనీవాసులకు పాఠశాల హెచ్‌ఎం వీరేశం, ఉపాధ్యాయులు సామ్యానాయక్, లక్ష్మీనారాయణ, పూర్ణచందర్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

కోఆపరేటివ్ బ్యాంక్ సేవలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

నర్సాపూర్ రూరల్: వాణిజ్య బ్యాంకులకు దీటుగా కోఆపరేటివ్ బ్యాంక్ సేవలను ప్రజలకు అందిస్తున్నామని నర్సాపూర్ కోఅపరేటివ్ బ్యాంకు మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని కాగజ్‌మద్దూర్‌లో ప్రజలకు కోఆపరేటివ్ బ్యాంకు సేవలతో పాటు డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అతి తక్కువ వడ్డీతో గృహ నిర్మాణ రుణాలు, పాడి గెదేలు, పౌల్ట్రీ పామ్, చిన్న పరిశ్రమలతో పాటు ఆయా రకాల రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. రైతులకు కావాల్సిన, వ్యాపార రుణాలు సైతం విరివిగా ఇస్తున్నట్లు తెలిపారు. ఇటీవల యూపీఐ సేవలు ప్రారంభించినట్లు చెప్పారు. రైతుల శ్రేయస్సు కొరకు నిరంతరం బ్యాంకు పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారావు, బ్యాంకు సిబ్బంది ప్రశాంత్, వేంకటస్వామి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన ఎంపీపీ సబిత

చేగుంట(తూప్రాన్): ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని నార్సింగి ఎంపీపీ చిందం సబిత హైదరాబాద్‌లో శనివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఎంపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, నార్సింగి మండల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.

షీ టీంపై అవగాహన

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులకు మెదక్ జిల్లా షీటీం ఇన్‌చార్జ్ నవీన్‌కాంత్ షీ టీంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో మహిళలపై జరిగే దాడులను అరికట్టేందుకు, మహిళా రక్షణ కొరకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సీతారామరావు దేశ్‌పాండే, ప్రిన్సిపాల్ వసంత, సౌమ్య విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరాఫరాలో అంతరాయం

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం విద్యుత్ అంతరాయం ఏర్పడినట్లు విద్యుత్ శాఖ ఏఈ స్వామి పేర్కొన్నారు. ఈ మేరకు విద్యుత్ మండల పరిధిలోని గ్రామాలు నందిగామ, రాయలపూర్, నస్కల్, రాంపూర్, నగరం, నందగోకులం, నిజాంపేట్, చల్మెడ గ్రామాల్లోని 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుదని తెలిపారు.

10 నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలు

టేక్మాల్(మెదక్): స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ లింగం ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్ఐ లింగం శనివారం తెలిపారు. పోటీలు ఈనెల 10, 11వ తేదీల్లో స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించబడతాయని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు వయస్సుతో సంబంధం లేకుండా టీంలుగా ఏర్పడి పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 9 లోపు సెల్: 94408 74367 ఫోన్ చేసి రిజిస్టేషన్ చేసుకోవాలని సూచించారు. మరింత సమచారం కోరకు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. వాలీబాల్ టోర్నీ నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎస్ఐ కోరారు.

డైరీ, కేలండర్‌లు ఆవిష్కరణ

రామాయంపేట(మెదక్): జిల్లా విద్యాధికారి రమేశ్ శనివారం మండలంలోని ప్రగతి ధర్మారం జెడ్పీ స్కూల్ వద్ద ఉపాధ్యాయులతో కలిసి టీయూటీఎఫ్ డైరీలు, కేలండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): రాష్ట్రోపాధ్యాయ సంఘం మండల శాఖ పక్షాన శనివారం ప్రాథమిక పాఠశాల నార్లాపూర్‌లో ఎస్టీయూ నూతన కేలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు ప్రణీత్, రామాయంపేట శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్‌గౌడ్, ఇంద్రసేనాచారి, నిజాంపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్, స్వామి, కోశాధికారి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు, నార్లాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం కేలండర్‌ను ఎంపీపీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, ప్రవీణ్, జిల్లా కార్యదర్శి పరమేశ్వర్‌రెడ్డి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం కేలండర్‌ను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్ రావు, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, ఎంఈఓ యాదగిరి, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోచయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రణీత్, మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, సత్యనారాయణ, నాయకులు తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మండల బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి లింగం**



కౌల్చారం(నర్సాపూర్): మండల బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎనగండ్ల గ్రామానికి చెందిన మంగలి లింగం ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు దయాకర్‌గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా చిన్నఘనపూర్ గ్రామానికి చెందిన మధు గౌడ్‌ను నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నాగరాజు, బీజేవైఎం అధ్యక్షుడు హరీశ్, బూత్ అధ్యక్షుడు సురేష్, రవి, గిరి, మహేశ్, బీజేపీ నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

◆ **ఓపెన్ స్కూల్ అడ్మిషన్ గడువు పొడిగింపు**

చిన్నశంకరంపేట(మెదక్): ఓపెన్ స్కూల్ అడ్మిషన్ గడువును ఈ నెల 9 నుంచి 13 వరకు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. అపరాధ రుసంలో అడ్మిషన్ పొందాలని, ఇతర వివరాలకు స్థానిక ఓపెన్ స్కూల్‌లో సంప్రదించాలని కోరారు.

◆ **'భక్తులు భగవన్నామస్మరణ మరువద్దు'**

చిన్నశంకరంపేట(మెదక్): భక్తులు ఎల్లవేళల భగవన్నామస్మరణ మరువద్దని శ్రీమాధవానందస్వామి సరస్వతీ సూచించారు. శనివారం మండలంలోని గవ్వలపల్లి చౌరస్తాలోని శ్రీగణపతి ఆలయ ప్రథమ వార్షికోత్సవాల్లో ఆయన హాజరన్నారు

◆ **ఆహ్వానం**

నర్సాపూర్: నర్సాపూర్‌లోని మల్లన్న ఆలయ వార్షికోత్సవాలకు రావాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గాలి అనిల్‌కుమార్‌కు ఆహ్వాన పత్రికను పలువురు కాంగ్రెస్ నాయకులు, యాదవసంఘం సభ్యులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

◆ **ఉచిత మెగా వైద్య శిబిరం**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో నరేన్ ఆస్పత్రి రామాయంపేట వారి ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు ఉచిత వైద్య శిబిరంలో దగ్గు, చాతినొప్పి, గురక, దమ్ము, ఊపిరితిత్తుల వ్యాధులపై ఉచితంగా టెస్టులు నిర్వహించి, 250కు పైగా మందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేన్ కుమార్ విశ్వనాథ్, గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మి, నర్సింలు, గ్రామ సెక్రెటరీ నర్సింలు, మావురం రాజు, డాక్టర్ అనూష, స్టాఫ్ అనసూయ, అభినయశ్రీ, రాకేశ్, స్వామి, శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

◆ **అధిక డబ్బులు వసూలు చేయొద్దు**

నర్సాపూర్: ఈకేవైసీ నమోదు కోసం రైతుల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ హబీబ్‌కాన్ ఆరోపించారు. ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... నర్సాపూర్‌లోని వ్యవసాయ కార్యాలయంలో రైతులు తమ ఆధార్ నంబర్లు, మొబైల్ నంబర్లను నమోదు చేసుకునేందుకు వచ్చిన రైతుల నుంచి నమోదు ఆపరేటర్ వంద రూపాయలు వసూలు చేస్తున్నాడని ఆయన చెప్పారు. ఆపరేటర్ తన ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నా.. వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని చెప్పారు. ఆపరేటర్ అధిక డబ్బు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని హబీబ్‌కాన్ జిల్లా ఉన్నతాధికారులను కోరారు.

◆ **టీఎల్ఎఫ్‌తో విద్య బోధన సులభతరం**

కౌల్చారం(నర్సాపూర్): విద్యాబోధన చేసే విధానంలో టీఎల్ఎఫ్ ప్రయోగం, విద్యార్థులు సులభతరంగా విషయాలను గ్రహించేందుకు అవకాశం ఉందని కౌల్చారం జెడ్పీటీసీ మేఘమాల పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం కౌల్చారంలో ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి టీఎల్ఎఫ్ మేళాను జెడ్పీటీసీతో పాటు సర్పంచ్ ఉమాదేవి, ఎంఈఓ నీలకంఠ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కరెంట్ రాజా గౌడ్, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **కొత్త హమాలీల నియామకం వెంటనే చేపట్టాలి**

కౌల్చారం(నర్సాపూర్): మండలంలోని చిన్నఘనపూర్ గ్రామ శివారులో ఉన్న ఐఎంఎల్ డిపోలో కొత్త హమాలీల నియామకం వెంటనే చేపట్టాలని సీఐటీయూ జిల్లా ఇన్‌చార్జ్ మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం డిపో ముందు శనివారం నిరుద్యోగ యువకులు రిలే నిరాహార దీక్షలను పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మల్లేశం దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నిరుద్యోగులకు హమాలీ పని కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ.. డిపోలో హమాలి పని 60 లక్షల రూపాయలకు బహిరంగ వేలం వేసిన పట్టించుకోవడం లేదన్నారు. మూడు నెలల కాలంగా రిలే నిరాహార దీక్షలు, వివిధ రూపాల్లో నిరసనలు చేపట్టినా డిపో అధికారులు తప్పుడు నివేదికలతో ప్రస్తుతం డిపోలో పనిచేస్తున్న హమాలీలకు వత్తాసు పలుకుతున్నారన్నారని ఆరోపించారు. నిరాహార దీక్షలో నిరుద్యోగ జేఏసీ కమిటీ సభ్యులు మల్లేశం, లక్ష్మీనారాయణగౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

◆ **వృద్ధ సంఘాలు ఎంతగానో దోహద పడతాయి**



నిజాంపేట(మెదక్): వృద్ధ సంఘాలు వృద్ధ మహిళలకు ఎంతగానో దోహదపడతాయని, 18 నుంచి 59 ఏళ్ల లోపు మహిళలు మహిళా సంఘాల్లో చేరాలని మండల ఎంపీపీ సిద్ధరాములు తెలిపారు. ఈ మేరకు డీఆర్డీఏ సెర్ప్ ద్వారా మండలంలో సంఘాల్లో లేని మహిళలు సంఘాల్లో చేర్పించుట, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులను కూడా సంఘాల్లో చేర్పించుటలో భాగంగా శనివారం నస్కల్ గ్రామంలో వృద్ధ సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాములు, జిల్లా డీపీఎం సురేశ్ కుమార్, మండల ఏపీఎం వెంకటస్వామి, సీసీ స్వరూప, వీఓఏలు నాగరాణి, రేణుక, వృద్ధులు పాల్గొన్నారు.